




నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభం

నెల్లూరు : రాష్ట్రవ్యాప్తంగా సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేస్తున్న వత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలతో నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభించనుందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు. మంగళవారం విశాఖ నుంచి నెల్లూరు నగర సమీపంలోని వెంకటేశ్వరపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నూతనంగా నిర్మించిన నైపుణ్య శిక్షణ కేంద్రం భవనాన్ని సిఎం వర్చువల్ గా ప్రారంభించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, అధ్యాపకులు, అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి వినీల్ కుమార్, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ శ్యాంసన్, ప్రిన్సిపాల్ ఎస్ రాజగోపాల్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్ హెడ్ శివ కుమార్ రెడ్డి ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెడ్పి చైర్‌పర్సన్

వామపక్ష, కాంగ్రెస్ కూటమిని ఆదరించండి..!

సిపిఎం జిల్లా కమిటీ పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు : రానున్న ఎన్నికల్లో వామపక్ష, కాంగ్రెస్ కూటమిని ఆదరించాలని వసిపిఎం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. మంగళవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బాలాజీ నగర్‌లోని సిపిఎం నగర కమిటీ కార్యాలయంలో విలేకర్ల సమావేవం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ మతోన్మాద బిజెపిని, దానికి మద్దతిచ్చే టిడిపి, జనసేన, నిరంకుశ వైసిపిలను ఓడించాలన్నారు. రాష్ట్రంలో త్వరలో జరిగే ఎన్నికల్లో వామపక్షాలు, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ తదితర లౌకికవాద పార్టీలను కలుపుకొని ఎన్నికల పోరులో సిపిఎం ప్రజల ముందుకు వస్తుందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే – ప్రజా ఉద్యమాల రథసారథి సిపిఎంను ఆదరించండి. బల పరచండి. వామపక్ష, కాంగ్రెస్ కూటమిని ఆదరించాలని కోరారు. నగరంలో సమస్యలకు పరిష్కారం చూపడంలో ఐదేళ్ల పాలనలో వైసిపి ప్రభుత్వం విఫల మైందన్నారు. నగరంలో ముఖ్యంగా డ్రెయినేజీ, దోమల సమస్య, టిడ్కో గహాలు, జగనన్న ఇల్లు, మంచినీరు, పారిశుధ్యం సమస్యలు అపరిష్కతంగా మిగిలి పోయాయని విమర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద బిజెపి ప్రజల మధ్య మతం పేరుతో చీలికలు సృష్టి స్తుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దొడ్డిదారిన అనేక ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందన్నారు. రాష్ట్రం విడిపోయే సమయంలో చేసిన హామీ మేరకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా తీరని ద్రోహం చేసిందన్నారు. విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించి ఉపాధిని దెబ్బతీసిందన్నారు. రాష్ట్రంలోని వైసిపి,టిడిపి,జనసేన పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం బిజెపికి వంత పాడుతున్నాయన్నారు. దేశ ప్రయోజనాలను,రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలి బిజెపికి దాసోహం అయ్యా యన్నారు. చొక్కాలు మార్చినట్లుగా పార్టీ మార్చడం సిగ్గు చేటన్నారు.రాజకీయ పార్టీలు చేస్తున్న స్వార్థపూరిత రాజకీయాలకు ప్రజలు స్వస్తి పలకాలని కోరారు. ఈ పరిస్థితుల్లో ప్రజా సమస్యల అజెండాగా నగర నియోజకవర్గ పరిధిలో విస్తత వార్డుల పర్యటనకు మార్చి 6 తేదీ నుంచి శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా 7వ తేదీన భగత్‌సింగ్ కాలనీ నుంచి జనార్ధనరెడ్డి కాలనీ వరకు, 8వ తేదీన కుక్కల గుంట మహాలక్ష్మి గుడి సెంటర్ నుంచి 47,48,49,50 వార్డుల్లో, కోటమిట్ట ప్రాంతంలోని షాదీమంజిల్ సెంటర్ వరకు, 9వ తేదీన ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతం నుంచి స్టోన్‌హౌస్‌పేట, పప్పులవీధి ప్రాంతాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎన్‌టిఆర్ నగర్ ప్రాంతంలో10వ తేదీన 4,5 వార్డుల్లో , 53వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం ప్రాంతంలో పర్యటన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. సిపిఎం, వామపక్షాలు, కాంగ్రెస్ లౌకికవాద పార్టీలను ప్రజలు ఆదరించాలని,ప్రజా మద్దతును అందించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. అజయ్ కుమార్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు,షేక్.మస్తాన్ బి, పి.చంద్రారెడ్డి, పి.సూర్యనారాయణ పాల్గొన్నారు



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



మాట్లాడుతున్న సిపిఐ నేత రావుల వెంకయ్య

బిజెపిని ఓడించడమే 'ఇండియా కూటమి' లక్ష్యం

ప్రజాశక్తి-కందుకూరు : దేశంలో రానున్న ఎన్నికల్లో బిజెపిని దానికి మద్దతు పలుకుతున్న పార్టీలను చిత్తుగా ఓడించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్ర విభజనలో ఎపికి ఇచ్చిన ప్రత్యేక హోదా పోలవరం ప్రాజెక్ట్, విశాఖ రైల్వే జంక్షన్ , విశాఖ హక్కును కార్పొరేషన్ శక్తులకు అప్పణంగా అమ్ముతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి టిడిపి జనసేన బిజెపికి దాసోహం అంటూ వారు తెచ్చిన చట్టాలకు చట్ట సభలలో మద్దతు ఇస్తూ ఏపీ ప్రజలను తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఎఐటియూసి నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-నెల్లూరు : అదాని కృష్ణపట్నం పోర్టుకు వచ్చిన నౌకలో బొగ్గును క్లీన్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కోదూరు కదురు వేలు, కవరగిరి యశ్వంత్ కుమార్ కుటుంబాలను పోర్టు యాజమాన్యం ఆదుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం ముత్తుకూరు శ్రామిక భవనంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం పోర్టులో విధులకు హాజరైన ఇరువురు కార్మికులు మధ్యాహ్నం చోటు చేసుకున్న సమయంలో మృతిచెందడం బాధాకరమన్నారు. పోర్టులో పనిచేస్తున్న కార్మికుల యాజమాన్యం భద్రతాచర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు. పోర్టులో ఇటీవల చోటు చేసుకున్న ప్రమాదంలో చనిపోయిన వారి రెండు కుటుంబాల్లో ఒక్కరికి పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలన్నారు.సిఐటియు కష్టపట్నం క్లస్టర్ అధ్యక్షులు గద్దం అంకయ్య మాట్లాడుతూ చనిపోయిన పోర్టు కార్మికులైన కోదూరు కదురు వేలు, కవరగిరి యశ్వంత్ కుటుంబాలకు పోర్టు యాజమాన్యం న్యాయం చేయాలన్నారు. ఈ ఘటనపై పోర్టు యాజమాన్యం స్పందించని పక్షంలో ముత్తుకూరు మండలంలోని ప్రజలను కదిలించి, వారి సహాయంతో మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తామన్నారు. పోర్టు కార్మికులు విజయ శ్రీనివాసులు ఉన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు

ఆటో స్టాండ్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక అయ్యప్పగుడి ప్రాం తంలోని ఆటో స్టాండ్ కమిటీ అధ్యక్షుడిగా ఎస్.కృష్ణారెడ్డి, కార్యదర్శిగా యు.శంకర్ ఎన్నికైనట్లు సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సిపిఎం రూరల్ కార్యాల యంలో జిల్లా ఆటో కార్మిక సంఘం(సిఐటియు) అయ్యప్ప గుడి స్థానిక ఆటో స్టాండ్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య పాల్గొని కార్మికులు ఐక్యమత్యంతో ఉండి క్రమశిక్షణతో ఉండాలని పిలుపు నిచ్చా రు. సిఐటియు రూరల్ అధ్యక్ష ,కార్యదర్శులు కొండా ప్రసాద్ కిన్నెర కుమార్ ,ఆటో యూనియన్ వ్యవస్థాపక కార్యదర్శి దేవతాటి సంపత్ కుమార్ ,యూనియన్ రూరల్ కార్యదర్శి ఎం సుధాకర్ పాల్గొని ప్రసంగించారు.ఈ సమా వేశానికి ఆటో కార్మిక సంఘం నాయకులు ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహించారు.



సమావేశం అనంతరం 13 మందితో నూతన కమిటీని ఎన్నికైనట్లు ప్రకటించారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎస్‌కె కాలేషా, అధ్యక్షులుగా ఎస్.కృష్ణారెడ్డి, కార్యదర్శిగా యు శంకర్ , కోశాధికారిగా కె. మనీ, ఉపా ధ్యక్షులుగా ఎస్. బాలసుబ్రమణ్యం, సహాయక కార్యదర్శిగా కె. నగరాజు ,మరో 8 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

జర్నలిస్టు భవన్‌కు కూలర్ బహూకరణ

నెల్లూరు :నగరంలోని జిల్లా జర్నలిస్టు భవన్‌కు వాటర్ కూలర్ ను శ్రీ సుందర్ హిమ్మత్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దినేష్ జైన్ వాటర్ కూలర్ వితరణ చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దినేష్ జైన్ మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న జర్నలిస్టుల కోసం వాటర్ కూలర్ ను ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. శ్రీను, సురేష్, సీనియర్ జర్నలిస్టు ఇసనాకుల మల్లికార్జున్ పాల్గొన్నారు.

15 మంది 'ప్రకాశం' విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-కందుకూరు : ఆర్.కె. ఇన్ఫోసిస్టమ్స్ కార్పొరేట్ కంపెనీ సోమవారం ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 15 మంది ప్రకాశం ఇంజి నీరింగ్ కళాశాల విద్యార్థులను ఉద్యోగాలకి ఎంపిక చేసింది. డెవలప్మెంట్ ఇంజనీర్లుగా వీరిని ఎంపిక చేసి ఆఫర్ లెటర్లను మంగళవారం మెయిల్ ద్వారా పంపినట్లు టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ తెలిపారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ హెడ్ ఆఫీసుగా ఉన్న ఆర్‌కె సిస్టమ్స్ హైదరాబాద్ బ్రాంచ్‌కి తమ విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఉద్యోగ నియామకాల సంక్షోభ సమయంలో ఏడాదికి 3.55 లక్షల వేతనంతో తమ విద్యార్థులను ఎంపిక చేసుకోవడం హర్షదాయకమని కరస్పాండెంట్ రామయ్య పేర్కొన్నారు. కంపెనీ హెచ్.ఆర్‌లకు కతజ్ఞతలు తెలిపారు. టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ శ్రీనివాస్, ప్లేస్మెంట్ ఆఫీసర్ బాలకష్ణ, సిస్టమ్స్ నిర్వహకురాలు సుమలత లకు రామయ్య అభినందనలు తెలిపారు.



ఉద్యోగాలు పొందినవారితో విజయ్ శ్రీనివాస్

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న దాతల సహకారం మరువలేనిదని స్థానిక మండల విద్యాశాఖ అధికారులు ఎంవివి ప్రసాదరావు, కె సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కోవూరు గ్రామానికి చెందిన కోవూరు మాల్యాద్రి పట్టణంలోని భవిత సెంటర్‌లో దివ్యాంగ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పెన్సిల్, బలపాలు మంగళవారం పంపిణీ చేశారు. చిన్నారులకు మధ్యాహ్న భోజనం, స్వీట్లు పంపిణీ చేశారు. ఎంఇఒ ప్రసాదరావు మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. మరో ఎంఇఒ సుబ్బారెడ్డి మాట్లాడుతూ దాతల సహాయం దివ్యాంగ విద్యార్థులకు తోట్పాటునందిస్తామన్నారు. భవితా కేంద్రం సేవలను సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఐఈఆర్‌పి కె ఉదయలక్ష్మి, ఆయా కావ్య, ఐఇడిఎస్ఎస్ ఏసుదాసు, సిఆర్ఎంటీలు రమణారెడ్డి, శ్రీను, కిరణ్, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది కీర్తి, రాగమ్మ, శ్రీలక్ష్మి ఉన్నారు.



డోలు, సన్నాయిలు బహూకరణ

ప్రజాశక్తి-కందుకూరు :పేద నాయి బ్రాహ్మణ కళాకారులకు తల్లిదండ్రులు లేని కళాకారుల పిల్లలకు ఉచిత డోలు ,నాదస్వరం బహుకరించారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైసిపి జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కందుకూరుకు చెందిన వల్లూరి. కోటేశ్వర రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకలలో ప్రతి సంవత్సరం లక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం సందర్భంగా తమ తల్లిదండ్రులైన కీర్తిశేషులు వల్లూరు బాలకోటయ్య శేషమ్మ జ్ఞాపకార్థం తాను, తన సోదరులు వల్లూరు సాంబ శివరావు ప్రతి ఏడాది నాయి బ్రాహ్మణ పిల్లలకు ఉచితంగా నాదస్వరం డోలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. న్యాయవాది వసంతలక్ష్మి మాట్లాడుతూపేద నాయి బ్రాహ్మణుల పిల్లల అభివృద్ధికి ఫీజులు, దుస్తులు, పుస్తకాలు ఉచితంగా అందజేస్తామన్నారు. కొత్తకోట వెంకటరావు, సుశీల దంపతులు ఈ కార్యక్రమం నిర్వహించారు. పి శ్రీహరి, కొత్తకోట శ్రీనివాసులు ఉన్నారు.



'ప్రకాశం'లో ధ్యాన కేంద్రం

ప్రజాశక్తి-కందుకూరు : ఓపిక, ఓర్పు మానసిక బలాన్ని చేకూరుస్తాయని కందుకూరు పిరమిడ్ స్థాపకులు సాయిరాం పేర్కొన్నారు. మగళవారం ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ ఓపెన్ ఆడిటోరియంలో విద్యార్థులతో ధ్యానం చేయించే కార్యక్రమానికి శ్రీకారం చేశారు. దశాబ్దం కిందట కందుకూరులో తాము ఆధ్యాత్మిక గురువు పత్రిజి శిష్యులుగా ధ్యాన కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. కళాశాల అకడమిక్స్ ఇంచార్జి ఎస్.ఎన్ మీరావలి విద్యార్థులను ప్రోత్సహించి ధ్యానంలో పాల్గొనే వారి సంఖ్యను వందలలో పెంపొందించాలని సాయిరాం వివరించారు.

నేడు వైసిపి సమావేశం

ప్రజాశక్తి ఉలవపాడు :ఉలవపాడులో మండల వైసిపి ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం3 గంటలకు ఎంఎల్ఎ, కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఇన్‌ఛార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ ఆత్మీయ సమావేశం విచ్చేస్తున్నట్లు మండల కన్వీనర్ తెలిపారు కావున ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : శంఖారావం కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని 25వ వార్డు కల్లూరి ప్రశాంతినగర్, కోటయ్య నగర్ ప్రాంతాలలో మంగళవారం టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ప్రచారం చేశారు.ఆమె ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి పరిపాలనలో ధరలు, పన్నులు పెరిగిపోయి, పేద, మధ్యతరగతి ప్రజలు పడుతున్న అవస్థలను ప్రజలు గమనించాలని సౌజన్య పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనంసేన ఉమ్మడి అభ్యర్థిగా కందుకూరు నుంచి ఇంటూరి నాగేశ్వరరావు పోటీ చేస్తారన్నారు. ఆదరించాలని కోరారు. ఆమె వెంట స్థానిక నాయకులు పేర్కొన్నారు.



విఓఎల ఉపాధిని దెబ్బతీసే

కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి -నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విఓఎల ఉపాధిని దెబ్బతీసే మూడేళ్ల కాల పరిమితి విడుదల చేసిన సర్కులర్ రద్దు చేయాలని ఎపి వెలుగు విఒఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. యూనియన్ నాయకులు కలెక్టర్ ఎం.హరి నారాయణ్‌ను కలిసి ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వివరించి, ఆ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ హెచ్‌ఆర్ పాలసీ అమ లు చేయాలని, రు.10 లక్షల గ్రూప్ ఇన్సూ రెన్స్ సౌకర్య కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ సంఘాల నుంచి చెల్లించాల్సిన రెండు వేల రూపాయల బకాయిలు తక్షణమే చెల్లించాలన్నా రు. గుర్తింపు కార్డులు పంపిణీ యూనిఫామ్ పంపిణీ చేయాలని కోరారు. పొదు పు సంఘాలకు గతంలో ఐదు లక్షల వరకు వడ్డీ రాయితీ ఉండేదని ఈ ప్రభుత్వ ఆయాలలో మూడు లక్షల కే వడ్డీ రాయితీ కల్పించడం దారుణమన్నారు. మహిళా నాయకులు షేక్ మస్తాన్‌బీ, కె.పద్మా, పలువురు వెలుగు విఒఎ



మాట్లాడుతున్న అన్నపూర్ణమ్మ

రక్షణ కల్పించండి..!

ప్రజాశక్తి-నెల్లూరు :తన కుమారుడి నుంచి ప్రాణ హానీ ఉందని, అధికారులు స్పందించిన తన ప్రాణానికి రక్షణ కల్పించాలని మనుబోలు, కెఆర్ పురం ప్రాంతంలోని బిసి కాలనీ నివాసి ఆశం సురేష్ వాపోయారు. మంగళవారం నగరంలోని జర్నలిస్టు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు. తన భార్య వైద్యం ఖర్చులకు తన కుమారుడు ఎటువంటి సహాయం చేయలేద న్నారు. కుమార్తెలు ఆర్థికంగా సహాయం చేశారన్నారు. కుమా రుడు, కోడలు తమ ఇంటిని, స్థలాన్ని ఆక్రమించుకున్నారని తెలిపారు. తమ ఇబ్బందులను పట్టించుకోకుండా తమపైనే పోలీసులకు ఫిర్యాదు చేశాడని తెలిపారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - ఉలవపాడు : మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఈనెల 8న మండలంలోని మన్నేటికోట గ్రామంలో గంగా పార్వతీ సమేత అమరలింగేశ్వర స్వామి ఆలయం ఉలవపాడులోని శ్రీ గంగా పార్వత వర్ధిని సమేత నీకంటేశ్వర స్వామి ఆలయాల్లో బ్రమ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నట్లు కార్య నిర్వహణ అధికారి కె. పి వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఉదయం 5 గంటల నుండి పూజలు జరుగుతు న్నాయన్నారు.

వరిగొండలో 'సోమిరెడ్డి' పర్యటన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రూ. 2.09 కోట్లు దోపిడీ జరిగిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. తోటపల్లిగూడూరు మండలం వరిగొండ గిరిజన కాలనీలో మంగళవారం ఆయన పర్యటించారు. గిరిజన కాలనీలో జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో చోటు చేసుకొన్న అవినీతి అక్రమాలపై చంద్రమోహన్ రెడ్డి ధ్వజమెత్తారు. జగనన్న కాలనీల పేరుతో గిరిజనులు, దళితుల ఇళ్ళ నిర్మాణాల్లో వందల కోట్ల రూపాయల దోపిడీ జరిగిందని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర యానాది సంగం అధ్యక్షులు చిన్న పెంచలయ్య, యానాది సంఘాల మహా కూటమి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏకుల సుదీర్, సహాయక కార్యదర్శి గందల రమేష్, కన్వీనర్ మల్లికార్జున, జిల్లా మహిళా అధయక్షురాలు అద్దురూ అరుణ, మండల పార్టీ అధ్యక్షుడు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోడూరు శ్రీని వాసులు రెడ్డి (వరిగొండ చినబాబి రెడ్డి), ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీని వాసులు, జనసేన నియోజికవర్గ ఇన్చార్జి బొబ్బెపల్లి సురేష్ నాయుడు ఉన్నారు.



మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని పోకూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అమ్మ వెల్ఫేర్ సొసైటీ తరపున డాక్టర్ బి.వి.రమణ సులోచన దంపతులు విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. జెడ్‌పిటిసి ఇంటూరి భారతి, ఎంపిపి పొనుగోట మౌనిక ముఖ్య అతిథులకు హాజరై విద్యా ర్థులకు పరీక్షల టైమ్‌లో పలు సూచనలు చేశారు. స్కూల్ స్టాఫ్, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు డాక్టర్ బి.వి.రమణ సులోచన దంపతులను స్కూల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.



వలేటివారిపాలెంలో..

పొదలకూరు : పొదలకూరులోని విజేత స్కూల్లో పదో తరగతి విద్యార్థులు సరస్వతి పూజ నిర్వహించారు. కరస్పాండెంట్ జి.కామాక్షి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. హెడ్‌మాస్టర్ టి. స్వప్న విద్యార్థులకు పరీక్ష సమయంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అకడమిక్ డీన్ ఎస్ కవిత పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అకాడమిక్ అడ్వైసర్ పి.వేణు మాట్లాడారు.

'బుర్రా'ను కలిసిన నాయకులు

ప్రజాశక్తి -కందుకూరు :. కందుకూరు నియోజక వర్గ వైసిపి సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్‌ని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వలేటివారిపాలెం మండలం చిన్న అమ్మపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ చెన్ని బోయిన ఓబులుకొండయ్యతో కలిశారు. ఆయన వెంట వైసిపి నాయకులు ఉన్నారు. వారంతా మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.



అనుమానాస్పదస్థితిలో యువకుడి మృతి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : యువకుడు అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన సంఘటన మం డలంలోని శాఖవరం ఎస్‌సి కాలనీ సమీపంలోని ప్రధాన రహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల వివరాల మేరకు శాఖవరం ఎస్‌సి కాలనీకి చెందిన చుంచు శివకష్ణ (32) మృతదేహం పోకూరు –విఆర్ కోట రోడ్డులో ఉండటాన్ని గుర్తించిన వారు పోలీ సులకు సమాచారం ఇచ్చారు. స్పందించిన గుడ్లూరు సిఐ సుబ్బారావు, లింగసముద్రం ఎస్‌ఐ బాజీబాబుతో కలిసి ఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. అనంతరం కాలనీలో స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మృతుడు తల్లి వెంకటరమణమ్మ, తండ్రి సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.




మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

'మానుగుంట' పయనంపై ఊహగానాలు

బిజెపిలోకి వెళ్తారంటూ ప్రచారం - మౌనంగా ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి వైసిపిని వీడి భారతీయ జనతా పార్టీలోకి వెళ్తారంటూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. టిడిపితో భారతీయ జనతా పార్టీ పొత్తు కుదిరితే ఆ కూటమి తరపున కందుకూరు నియోజకవర్గం నుంచి మహీధర్ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగుతారని ఆ ప్రచారం సారాంశం. కొన్ని వార్తా సంస్థలు, పత్రికలు ఈ కథనాయాలను పదేపదే వండివారుస్తున్నాయి. అయితే మహీధర్ రెడ్డి ఈ విషయమై అధికారికంగా నోరు విప్పడం లేదు. ఇప్పటికే పలుమార్లు ఆయన తనకు పార్టీ మారే ఉద్దేశం లేదని చెప్పారు. మూడు రోజుల కిందట మాచవరంలో తనను కలిసిన వైసిపి ప్రధాన కార్యదర్శి విజయ్ సాయి రెడ్డి బృందానికి కూడా మహీధర్ రెడ్డి ఈ విషయమే స్పష్టంగా చెప్పారు. విజయ్ సాయి రెడ్డి బుధవారం ఉదయం జాతీయ రహదారి మీదుగా నెల్లూరుకు కారులో వెళ్లనున్నారు. ఉలవపాడులో విజయసాయి రెడ్డికి మానుగుంట మహీధర్ రెడ్డి తో పాటు కందుకూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ స్వాగతం పలుకుతారని పార్టీ మంగళవారం సాయంత్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. మహీధర్ రెడ్డి తాడేపల్లిలో పార్టీ నేతలను కలిసిన తర్వాతే ఈ ప్రకటన వెలువడిందని తెలిసింది. అధిష్టానం ఆదేశాల మేరకు మహీధర్ రెడ్డి మంగళవారం ఉదయం తాడేపల్లికి వెళ్ళారని తెలిసింది. మరోవైపు సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ తనదైన శైలిలో నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు. లింగసముద్రంలో సోమవారం ఆ మండల నేతలు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కొద్ది మంది నేతలు తప్ప మిగిలిన వారంతా ఆ సమావేశానికి హాజరయ్యారు. ఉత్సాహంగానే ఆ సమావేశం జరిగిందని పార్టీ వర్గాలు తెలిపాయి. అలాంటి మండల స్థాయి సమావేశమే ఉలవపాడు లో జరగనుంది. కార్యకర్తలను మరింత మందిని సమీకరించడానికి బుర్రా బృందం ప్రయత్నాలు చేస్తోంది. జన బలం లేని ఒకరిద్దరు నాయకులు తప్ప మిగిలిన నాయకులు, కార్యకర్తలు ఉలవపాడు సమావేశాన్ని విజయవంతం చేయడానికి కషి చేస్తున్నారని వైసిపి నేతలు చెబుతున్నారు.



ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

జయహో బిసి సదస్సుకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు :మంగళగిరిలో టిడిపి చేపట్టిన జయహో బిసి బహిరంగ సభ, బిసి డిక్లరేషన్ సభను జయప్రదం చేయడం కోసం కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బిసి సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో మంగళవారం బయలుదేరారు. వాహన ర్యాలీని ఇంటూరి నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని స్వర్గీయ ఎన్టీఆర్, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్, జగజీవన్ రామ్ విగ్రహాలకు నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు రాష్ట్ర చరిత్రలో బీసీల అభ్యున్నతి కోసం, హక్కుల కోసం పాటు బడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్న ఎన్టీఆర్ మరియు నారా చంద్రబాబు నాయుడు ప్రభు త్వాలలో అన్ని రకాలుగా బీసీలకు పెద్దపీట వేశారని నాగేశ్వరరావు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పట్టణ బీసీ జిల్లా అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకష్ణ, ఉన్నారు.



రైల్వే స్వీపర్స్‌కు జీతాలు చెల్లించాలి

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి రైల్వే స్టేషన్‌లో సుమారు ఐదు సంవత్సరాల నుండి స్వీపర్లుగా పనులు చేస్తున్న కార్మికులకు కల్పించిన పిఎఫ్, ఇఎస్ఐ, ఐదు సంవత్సరాల నుండి కార్మికుల పేరుతో జమ కాలేదని, మూడు నెల జీతాలను చెల్లించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మాస్టర్ ఎం అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్‌కె రెహానా బేగం మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌లో స్వీపర్లుగా ఐదు సంవత్సరాల నుండి 6 మంది కార్మికులు పనులు చేస్తున్నారని వీరి పేరుతో కాంట్రాక్టర్ పిఎఫ్, ఇఎస్ఐ, ఇప్పటివరకు జమ చేయలేదన్నారు. అంతేకాకుండా మూడు నెలల నుండి జీతాలు చెల్లించలేదని, ఇదేమని రైల్వే అధికారులను సిఐటియు యూనియన్‌గా అడిగినా ఆ కాంట్రాక్టర్ పీరియడ్ అయిపోయిందని, తమకేమీ సంబంధం లేదని కాంట్రాక్టర్‌ను అడగాలని సమాధానం చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇక్కడ కార్మికులు పనులు చేస్తుంటే అధికారులు వారితో పనులు చేయించుకుంటూ వీరి సమస్యలు అధికారులకు పట్టదా అని ప్రశ్నించారు. వీరికి 1-10 -2023 ఒప్పందం ప్రకారం కాంట్రాక్టర్ వీరికి పిఎఫ్, ఇఎస్ఐ, కటింగ్ పోనూ రూ.12,500 జీతం ఇవ్వాల్సి ఉండగా కానీ 7500 ఇచ్చి కార్మికులను శ్రమ దోపిడీ చేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. వీరికి రావాల్సిన జీత బకాయిలు వెంటనే చెల్లించాలని పేరుతో ఐదు సంవత్సరాలుగా జమ చేయాల్సిన పిఎఫ్, ఇఎస్ఐలను జమ చేసి ఆ కాంట్రాక్టర్‌పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఈ స్టేషన్‌లో పారిశుధ్య పనులు సుమారు 20మంది చేయాల్సిన అవసరం ఉండగా గతంలో చిన్న స్టేషన్‌గా ఉన్నప్పుడు 17మంది కార్మికులు పనులు చేసేవారని ఆ తరువాత తగ్గుతూ 6 మంది కార్మికులే ప్రస్తుతం పనులు చేస్తున్నారని ఇది చాలా దారుణమన్నారు. ఇప్పుడు రైల్వే స్టేషన్ బాగా పెరిగిందని, ప్లాట్ ఫారాలు ఎక్కువ పెరిగాయని పార్కులు స్టేషన్ రూములు బాగా పెరిగాయని, దాన్నిబట్టి కార్మికులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తక్షణ మందితో ఎక్కువ పనులు చేయించుకోవడం చాలా అన్యాయమన్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు రైల్వే స్టేషన్ పరిధిని బట్టి కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. అలా లేనిపక్షంలో కార్మికులను పెంచకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, కార్మికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

నూతన రాజకీయ ప్రణాళికలు సిద్ధం

ప్రజాశక్తి-ఉదయగిరి

నూతన రాజకీయ ప్రణాళికలు సిద్ధం చేశామని ఇప్పటికే నియోజకవర్గంలోని జనసేన – తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కలిశామని ఉదయగిరి నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ అన్నారు. మంగళవారం ఉదయగిరి నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ నెల్లూరు లోని పొలిట్ బ్యూరో సభ్యులు మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని, నెల్లూరు రూరల్ తెలుగుదేశం అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని, మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు నియోజవర్గ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సుదుర్ఘ చర్చ చేశారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలుపే ధ్యేయంగా నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త నాయకులతో మమేకమై ఉదయగిరి కొండపై టిడిపి జెండాను ఎగురవేయాలని వారు కోరారు. అనంతరం కాకర్ల సురేష్ మాట్లాడుతూ నూతన రాజకీయ ప్రణాళికలు సిద్ధం చేశామని ఇప్పటికే నియోజవర్గంలోని జనసేన – తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కలిశామని, వారి అందరి సూచనలతో నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ అత్యధిక గెలుపును, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.


ఆనంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

'జగనన్న మహిళా మార్ట్' ప్రారంభం



ప్రజాశక్తి-కావలి : మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "జగనన్న మహిళా మార్ట్"ను మంగళవారం కావలి ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పేద మహిళల ఆర్థిక స్వయం సమృద్ధి సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆయనతో మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ మహిళా మార్ట్‌కు పెట్టుబడిగా తన రూ.5లక్షలు అందజేస్తానని విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు, మెప్మా సిబ్బంది, తదితరులున్నారు.

8న మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-కావలి : కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో 8వ తేదీన స్థానిక పెన్షనర్ల భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకుల రమణయ్య ప్రకటనలో తెలిపారు. మహిళా దినోత్సవ ప్రాధాన్యత, ఉద్దేశం తదితర అంశాలపై వక్తల ఉపన్యాసాలుంటాయన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ కనపరుస్తున్న మహిళలకు సత్కారాలుంటాయన్నారు. సభానంతరం మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామన్నారు. కనుక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

చిరంజీవి యువత కమిటీల ఏర్పాటు

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజక వర్గంలో జనసేన – టిడిపి ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా వడివడిగా చిరంజీవి యువత అడుగులు వేస్తుందని, కావలి నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఉన్న చిరంజీవి యువత, పవన్‌కళ్యాణ్ యువతలో భారీగా మార్పులు చేశారు. మంగళవారం జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ నందు నెల్లూరు జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు ఈగి సురేష్, పవన్ కళ్యాణ్ యువత అధ్యక్షులు గుడి హరి కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో భారీగా మార్పులు చేర్పులు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు వై రవికుమార్ మాట్లాడుతూ ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని పదికి పది స్థానాలు ఉమ్మడిగా గెలవాలని ముందుగా అభిమానులు అందరూ ఏకం కావాలన్నారు. వచ్చే ఎన్నికలలో మనసాక్షిగా కీలకం కానుందన్నారు. గుడిపల్లి వెంకయ్య, మానేపల్లి రిషికేష్, సూరిపోగు రాజేష్, బొమ్మల విద్యాసాగర్, గడ్డే మహేంద్ర, వాయిల్ల వెంకయ్య బాబు, పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలపై ఆరా..



ప్రజాశక్తి-జలదంకి : ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం – జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపు కోసం మండల జనసేన సీనియర్ నాయకులు మంగళవారం ప్రచారాన్ని మొదలుపెట్టారు. జలదంకి మండలానికి చెందిన ఉదయగిరి నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు నిమ్మలపల్లి రామ్ చైతన్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎలికా అగ్రహారం, రామవరప్పాడు, చోడవరం పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఒకవైపు టిడిపి నాయకులతో సమ ఆలోచనలు నిర్వహిస్తూ మరోవైపు తమ పార్టీ మద్దతుదారుల తమకు పరిచయస్తులతో సమ ఆలోచనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ చైతన్య టిడిపికి చెందిన ఎలికా అగ్రహారం సర్పంచ్ మంగు తిరుమల స్థానిక నాయకులు కొర్లపాటి రామారావు, రామవరప్పాడు సర్పంచ్ రవినాయుడు, చోడవరం నాయకులు మండపల్లి మదన్‌లతో చర్చలు నిర్వహించారు. గ్రామాలలో సమస్యల ప్రజా సమస్యలపై ఆరా తీశారు. కాకర్ల ఇప్పటికే చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో ప్రజాహిత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తద్వారా అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. కాకర్ల సురేష్ లాంటి వ్యక్తి ఈ ప్రాంతానికి ఎంఎల్ఎ అయితే ఈ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు సింగనపేటరవింద్, తొట్లపూడి సురేంద్ర, పాలంకి వేణు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డికి శుభాకాంక్షలు




ప్రజాశక్తి-ఉదయగిరి : రాజ్యసభ సభ్యులు, పార్లమెంట్ అభ్యర్థి విజయ సాయిరెడ్డిని ఎంపిపి జయంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళ వారం దుత్తలూరు మండల ఎంపిపి చేజర్ల జయంత్ రెడ్డి, మాజీ కమ్మవారిపాలెం సొసైటీ అధ్యక్షులు చేజర్ల చాలామరెడ్డి, మాజీ మండల కన్వీనర్ వాసు పల్లి వెంకటేశ్వర్లు రెడ్డి, తాడేపల్లిలోని సిఎం కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థిగా నెల్లూరు ఎంపిగా విజయసాయి రెడ్డిని ఎన్నుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డి ఎంపికపై ఎంఎల్ఎ అభ్యర్థి, ముఖ్యమంత్రి గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

అటవీప్రాంతం రక్షణకు చర్యలు

ప్రజాశక్తి-సీతారామపురం : సీతారామపురం ఫారెస్ట్ సెక్షన్ పరిధిలోని దేవమ్మ చెరువు అటవీ ప్రాంతంలో వెలసి ఉన్న ప్రముఖ శైవ క్షేత్రమైన ఘటిక సిద్ధేశ్వరం ఆలయం చుట్టూ ఉన్న అటవీ ప్రాంతాన్ని మహాశివరాత్రి సందర్భంగా ఉత్సవాల సమయంలో రక్షించుకోవాలని అటవీశాఖ ఉదయగిరి రేంజ్ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం సిద్ధేశ్వరంలో పర్యటించి ఆలయ కమిటీ చైర్మన్ లకిడి బ్రహ్మయ్య, పూజారి సిద్దయ్య, మహేశ్వర స్వామి, ఇతరులకు తగు సూచనలు తెలియజేశారు. ఉత్సవాల సమయంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని, పేపర్ గ్లాసులు పేపర్ ప్లేట్ల, మట్టి కుండల ద్వారా మంచినీటి సరఫరా చేసి, భక్తుల అవసరాలు తీర్చేలా చూడాలని తెలిపారు. పోలంగారిపల్లి వద్ద అటవీ తనిఖీ కేంద్రంలో ప్రతి ఒక్క వాహనం తనిఖీ చేయించుకుని అటవీ శాఖ సిబ్బందికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో సీతారామపురం ఫారెస్ట్ సెక్షన్ అధికారి మునీర్, బీట్ అధికారులు గౌతమ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి రాజకీయంపై చర్చ




ప్రజాశక్తి-సీతారామపురం : నెల్లూరు వైసిపి ఎంపి అభ్యర్థి, రాజ్యసభ సభ్యుడు వేణుంబాక విజయసాయిరెడ్డిని తాడేపల్లిలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో సీతారామపురం మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరు రాజు, గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గంలో రాజకీయ స్థితిగతులపై చర్చించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ఎంపి, ఎంఎల్ఏ అభ్యర్థులకు ఉదయగిరి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా పనిచేయాలని విజయసాయిరెడ్డి నేతలకు సూచించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి మరోసారి జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రతిజ్ఞతో పనిచేయాలని నియోజకవర్గంలోని తమ అనుచరులందరికీ దిశానిర్దేశం చేసి నియోజకవర్గంలో వైసిపి గెలుపునకు పనిచేస్తామని విజయసాయి రెడ్డికి తెలిపామని నేతలు అన్నారు.

తోటల పెంపకంతో ఆరోగ్య సంరక్షణ

ప్రజాశక్తి-కావలి : మిద్దె పెరటి తోటల పెంపకం వల్ల ఆరోగ్యం, ఆహ్లాదంతో పాటు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని దొడ్ల ఆదిలక్ష్మిరెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా కావలి రెడ్ క్రాస్ భవనంలో మంగళవారం గ్రీన్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో మిద్దె తోటల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న విశ్వోదయ విద్యా సంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్ రెడ్డి సతీమణి దొడ్ల ఆదిలక్ష్మిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పాల్గొన్న కావలి మిద్దె తోటల పెంపకం గ్రూప్ అడ్మిన్ నర్రా సాయిరాం, కొసరి, రమణారావు, వాణి, కావలి వాసవి వనిత లెజెండ్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఇన్నమూరి హేమలత ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సభ్యులతో కలిసి గ్రీన్ హ్యాండ్స్ అధ్యక్షురాలు వేమూరి గాయత్రిని ఘనంగా సత్కరించారు.

ఆత్మీయులతో సమావేశం



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని బాపూజీనగర్ ఆయన కార్యాలయంలో మంగళవారం కావలి, ఉదయగిరి నియోజకవర్గాల ఆత్మీయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయులను ఉద్దేశించి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తనకు తన రాజకీయ ఎదుగుదలకు తన వెన్నంటే ఉండి సూచనలు సలహాలు ఇస్తూ ప్రతి ఆపదలో తన వెంట నడుస్తున్న ప్రతి అభిమానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆత్మీయుల అభిప్రాయం మేరకే రెండురోజులలో ఏ నిర్ణయం తీసుకుంటానని తెలియజేస్తున్నాను.

ప్రయోగశాలలో పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ప్రయోగశాలలను మంగళవారం లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ అధికారి డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌వలీ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రయోగశాలలో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలోని పరిస్థితులపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజేత, వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ పెంచలయ్యతో ప్రత్యేకంగా సమీక్షించారు. కార్యక్రమంలో డిసిఎం సత్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : ఎన్నికల కోడ్ వస్తున్న నేపథ్యంలో పోలింగ్ అధికారులు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని ఉదయగిరి రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నెల్లూరి హనుమంతరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ పోలింగ్ అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వాడు ఎప్పుడు వచ్చిన సిబ్బంది సిద్ధంగా ఉండాలని, అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రధానంగా గాలి, వెలుతురు, తాగునీటి సౌకర్యం, ర్యాంపులు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ జరుగుతున్న సర్వేలు ఎన్నికలు సజావుగా జరిగేందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని వారు కోరారు.

7న జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపిఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో ఆత్మకూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 7వ తేదీ గురువారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణారెడ్డి మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని ఈ జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఏపిఎస్ఎస్‌డిసి జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి విజయ్‌వినీల్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివరాల కోసం ఫోన్ 9182799405, 7901620305 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

సాగునీరిచ్చి ఆదుకోండి సారూ..

ప్రజాశక్తి-జలదంకి : పంట దశలో ఎండు ముఖం పట్టిన తమ పైర్లకు సాగునీరు అందించి ఆదుకోవాలని బ్రాహ్మణ శాఖ అగ్రహారం బీకేటి వాగు ఆయకట్టు రైతులు జల వనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. బీకేటి వాగు కింద ఎగ్గిపోతూ 100 ఎకరాలు వరి సాగు చేసి ఉన్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం పంట చిరు పొట్ట దశలో వెన్ను దశలో ఉందన్నారు. బికె అగ్రహారంలోని కాకమ్మ చెరువు నీటిని వాగుకు విడుదల చేసి పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఎంఎల్ఏ రామిరెడ్డికి స్వాగతం



ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గంలోని పరపతి పట్టుకలిగిన కుటుంబాలలో ఒకటయిన బెజవాడ ప్రకాశరావు (బిపిఎస్ సంస్థ నిర్వాహకులు) కుటుంబం నుంచి ఎంఎల్ఏ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి అపూర్వ ఆదరాభిమానాలు లభించాయి. మంగళవారం ఉదయం స్థానిక కళుగోళమ్మపేటలోని వీరి గృహానికి ఆహ్వానించి ఘనమైన ఆతిథ్యమిచ్చారు. బెజవాడ ప్రకాశరావు – శకుంతలమ్మ దంపతులతో పాటు ఆయన సోదరుడు ప్రముఖవైద్యుడు బెజవాడ రవికుమార్ హాజరయ్యారు. తమ కుటుంబాలకు అత్యంత హన్నిహితుడైన ప్రతాప్‌ుమార్ రెడ్డి రాజకీయ నాయకుడిగా కంటే ఒక ఆత్మీయ స్నేహితుడిగా తమతో మెలగడం ద్వారా విడదీయరాని అనుబంధాన్ని ఏర్పర్చుకున్నట్లు ఈ సందర్భంగా బెజవాడ కుటుంబసభ్యులు తెలిపారు. సహృదయుడూ సౌమ్యుడూ నిస్వార్థ సేవాభిలాషిగా అందరి మన్ననలూ పొందుతున్న ప్రతాప్‌కుమార్ రెడ్డి మరోసారి ఎంఎల్ఏగా గెలిస్తే ఉన్నత స్థానం లభించడం ఖాయమనీ, తద్వారా కావలి అద్భుతంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ ఈ కుటుంభం ఆశీస్సులు తనకు ఒక సెంటిమెంట్ అని వీరు ఆశీర్వదించడం సంతోషకరమన్నారు. నిష్కల్మషంగా ఇలాంటి పెద్దల అండదండలు తనకు లభిస్తున్నందున కావలిని అభివృద్ధి చేసేందుకు తన శక్తిమేరకు కృషి చేయాలనే పట్టుదల పెరిగిందన్నారు. ఇటీవల కావలి కాపుల ఆత్మీయ సమ్మేళనం అనంతరం కావలిలో ప్రముఖులైన ఈ కుటుంబం ఇలా ఎంఎల్ఏను అక్కున చేర్చుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. బెజవాడ కుటుంబానికి చెందిన పులగం ప్రసాద్, స్థానికనాయకులు దామిశెట్టి శ్రీనివాసుల నాయుడు, దామిశెట్టి సుధీర్ నాయుడు, కనమర్లపూడి నారాయణ, తదితరులు ఉన్నారు.

మహిళలకు రక్షణ కరువు


మాట్లాడుతున్న ఎల్ శ్యామల

ప్రజాశక్తి-కావలి

అంతర్జాతీయ మహిళా పోరాట దినం 'మార్చి 8' స్ఫూర్తిని సిద్ధం చేయాలని స్త్రీ విముక్తి సంఘటన జిల్లా నాయకురాలు ఎల్ శ్యామల పిలుపునిచ్చారు. కావలి జెడ్‌పి గర్ల్స్ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం 'మార్చి 8' సందర్భంగా మంగళవారం స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో సభను నిర్వహించారు. సభకు హెచ్ఎం ఎ వి ఎం శేషమ్మ అధ్యక్షత వహించారు. వక్తగా లాయర్ సాయిప్రసాద్ మాజీ బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. మరొక వక్తగా రిటైర్డ్ దంత వైద్యులు డాక్టర్ దినకరన్ మాట్లాడారు. ఇంకా లక్ష్మీరెడ్డి, ఎఐఎఫ్‌టియు (న్యూ) జిల్లా నాయకులు, మహిళా టీచర్లు పాల్గొన్నారు. స్త్రీ విముక్తి సంఘటన జిల్లా నాయకురాలు ఎల్ శ్యామల మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం 'మార్చి 8' నేపథ్యం వివరించారు. మహిళలపై, బాలికలపై దాడులను, హింసను ప్రేరేపిస్తున్న సినిమాలను, టివి, సెల్ ఫోన్లలో వచ్చే విష సంస్కృతి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో అన్ని రంగాలలో తీవ్రమవుతున్న సంక్షోభం నేపథ్యంలో మహిళల జీవనం మరింత కష్టాల మయమవుతుందన్నారు. పేదరికం, ఉపాధి లేమి వంటి సమస్యలతో పాటు పితృ స్వామిక అణచివేత, పెరుగుతున్న సాంస్కృతిక విధ్వంసం మహిళలకు, బాలికలకు ఎక్కడా రక్షణ లేకుండా చేస్తుందన్నారు.

పేదల కోసమే సంక్షేమ పాలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రజాసంకల్ప పాదయాత్రలో ప్రతి పేదవాడి కష్టాన్ని తెలుసుకుని ముఖ్యమంత్రి అయ్యాక పేదల అభివృద్ధికే ఐదేళ్లపాటు సంక్షేమ పాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని, ప్రజలందరీ ఆశీర్వాదంతో మళ్లీ గెలిచేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయేనని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవ యాత్రలో భాగంగా మంగళవారం చేజర్ల మండలం నడిగడ్డ అగ్రహారం, మాముడూరు గ్రామాలలో నిర్వహించారు. గ్రామాలకు విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి జగనన్న సంక్షేమం గురించి ప్రజలందరికీ వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా పర్యటించిన సమయంలో గ్రామస్తులు తెలిపిన పలు అభివృద్ధి పనులకు రూ.40లక్షలు నిధులు అందజేసి నట్లు వివరించారు. డిబిటి, నాన్ డిబిటి పథకాల ద్వారా 9780 మంది లబ్ధిదారులకు రూ.10. 94 కోట్లు నిధులు అందజేశారన్నారు. రెవెన్యూ వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలతో 153మంది రైతులకు 243. 32 ఎకరాల్లో భూసమస్యలు పరిష్కారమయ్యా యని వివరించారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైన నాటి నుంచి 4.50లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు మంజూరు చేయించామన్నారు. విద్యాభి వృద్ధి కోసం ముఖ్యమంత్రి జగనన్న అందజేస్తున్న అనేక పథకాల్లో భాగంగా 62మంది విద్యార్థులకు రూ.13.63 లక్షల విలువ చేసే ట్యాబ్‌లను అందజేసి నట్లు తెలిపారు. సచివాలయం లో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమస్యా నమోదు పుస్తకం ద్వారా ప్రజలకు 659సమస్యల్లో అత్యధిక సమస్యలను పరిష్కరించి వాటిని పరిష్కరించినట్లుగా లబ్ధిదారుల కు తెలియజేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో వలంటీర్ల ద్వారా సచివాలయానికి ప్రజల సమస్యలు తెలిపితే ఎంవిఆర్ ఆమోద్ ద్వారా వాటిని ఆయా శాఖల అధికారులకు పంపి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుంచి అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు రానున్న రోజుల్లో ఆయా గ్రామాలకు చేయనున్న అభి వృద్ధిని వివరిస్తూ విజయీభవయాత్రను నిర్వహిస్తు న్నామన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ ఆశీర్వ దిస్తే వలంటీర్, సచివాలయ వ్యవస్థలు కొనసాగుతా యని, ప్రజలందరికీ గడప వద్దకే సంక్షేమం లభిస్తుం దని, అందుకోసం ప్రజలంతా జగనన్న వెంటే నడవాల ని కోరుతున్నామని తెలిపారు. దేశంలోనే మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 99శాతం అమలు పరిచామని, ఎవరికైనా మంచి జరిగితేనే తనకు ఓటేయ్యండి అంటూ ముఖ్యమంత్రి జగనన్న ప్రజలను కోరుతున్నా రని, ఆయన కోరిన విధంగా 175కు 175 స్థానాల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించి కోరుతున్నామన్నారు. అనంతరం మాముడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, మిల్క్ చిల్లింగ్ సెంటర్లను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ శాశ్వత భవనాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. దుత్తలూరులోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'తాను సిఎంను కలిసినప్పుడు ఒక మాట చెప్పారని, పులివెందుల తర్వాత ఉదయగిరిలో మెజార్టీ ఉండాలని అన్నారన్నారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని పార్లమెంటుతోపాటు ఏడు నియోజకవర్గాల్లో వైసిపి ఘన విజయం సాధిస్తుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని ప్రకటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా నాయకులు కార్యకర్తలు ఆయన గెలుపు కోసం ఎనలేని కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొదటిసారిగా నెల్లూరుకు వస్తున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలకాలని కావలి నుంచి నెల్లూరు వరకు వేలాది వాహనాల్లో లక్షలాదిమంది కార్యకర్తలు నాయకులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో తాను గెలవబోతున్నానని, మండలాల వారి బూత్ కన్వీనర్‌లతో సమావేశమై రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన సూచనలు సలహాలతో పాటు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మేకపాటి అభినయరెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ అలీఅహ్మద్, వైసిపి ఎనిమిది మండలాల కన్వీనర్లు, నాయకులు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

నాణ్యతతో పనులను పూర్తి చేయాలి


మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

ప్రజాశక్తి-ఉదయగిరి

నాడు – నేడు పనులు నాణ్యమైన వస్తు వులను వాడుతూ నాణ్యత తో త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఇఒ-1 షేక్.మస్తాన్ వలీ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న మనబడి నాడు-నేడు ఫేజ్-2లో ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు సమావేశ నిర్వహించి మనబడి జగనన్న నాడు-నేడు ఖాతాలలో అన్ని పాఠశాలలకు ప్రభుత్వం నిధులు జమ చేసి ఉన్నారని, నాణ్యమైన వస్తువుల వాడుతూ నాణ్యతతో త్వరితగతిన నూతన టాయిలెట్స్ నిర్మాణం, రన్నింగ్ వాటర్, ఎలక్ట్రిఫికేషన్, కిచెన్ షెడ్ పనులకు ప్రాధాన్యమిస్తూ పూర్తి చేయాలని మేజర్, మైనర్ రిపేర్స్ కింద టాయిలెట్స్ మరమ్మతులు, ఎలక్ట్రిఫికేషన్, కిచెన్ షెడ్ మరమ్మతులు చేయలన్నారు. కార్యక్రమంలో ఎపి ఇడబ్ల్యూఐడిసి అసిస్టెంట్ ఇంజనీర్ శ్రావణ్‌కుమార్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్ఇడి బల్బులు పంపిణీ



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం పాత బిట్రగుంట పంచాయతీ హరిజనవాడలో వీధి దీపాలు లేక చిమ్మ చీకట్లో ఆ ప్రాంతవాసులు కాలం గడుపుతున్నారని సోమవారం వారికి ఎల్ఇడి బల్బులను పసుపులేటి వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నెలలు తరబడి వీధి దీపాలు లేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు పంచాయతీ అధికారుల స్థానిక సర్పంచ్ దృష్టికి తీసుకుపోయినా ఫలితం శూన్యమన్నారు. విద్యుత్ దీపాలు లేక అవస్థలు పడుతున్నామని ఈ నేపథ్యంలో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్‌కు తెలుపగా వారి సోదరుడు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కార్య నిర్వాహకులు, మాజీ మండల అధ్యక్షులు పసుపులేటి వెంకటేశ్వర్లు ఎల్ఇడి లైట్లు గ్రామస్తులకు అందజేసినట్లు తెలిపారు. అనంతరం పసుపులేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయకులకు ఎస్‌సి ఎస్‌టి బిసి మైనార్టీ ఓట్లు మాత్రం కావాలి కానీ, కనీసం వారు నివసిస్తున్న గ్రామాలలో వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. పిఎస్ఆర్ చారిటబుల్‌ట్రస్ట్ స్థాపించి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామన్నారు. పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ పసుపులేటి సుధాకర్ యువసేన ప్రత్యూష, గ్రామస్తులు తదితరులున్నారు.


భారీగా తరలుతున్న నాయకులు

'జయహో బిసి ' సభకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మంగళగిరిలో జరిగే జయహో బిసి మహాసభకు ఉదయగిరి నియోజకవర్గం నుండి టిడిపి – జనసేన ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థిగా ఉన్న కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని బిసి నాయకులంతా వరికుంటపాడు మండలం తిమ్మారెడ్డిపల్లికి చేరుకొని అక్కడ కాకర్ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ మంగళవారం ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు.

అంబరాన్నంటిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని కోడూరు పంచాయతీ చెన్నపల్లిపాలెం హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అంబరా న్నం టాయి. ప్రధానోపాధ్యాయులు రావి నూతల సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో సరస్వతి పూజ, వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి పూలమండపాన్ని చక్కగా అలంకరించి వేద పండితులచే పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆల్ ది బెస్ట్ చెప్పి ఆశీర్వదించారు. పదవ తరగతి పరీక్ష రాస్తున్న 104 మంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాకమిటీ సభ్యులు, మిడ్డేమిల్స్ ఏజెంట్లు పరీక్ష సామగ్రి (రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్స్‌లు అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జయరామ నాయుడు మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు చాలా కఠినంగా నిర్వహిస్తారని విద్యార్థు లందరూ ఈ 20 రోజులు కష్టపడి చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. మండల స్థాయిలో జిల్లా స్థాయిలో చెన్నపల్లిపాలెం పాఠశాల మొదటి స్థానంలో నిలవాలని విద్యార్థు లకి సూచిం చారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, పాటలు, డాన్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన



మాట్లాడుతున్న ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ జి. శివన్నా రాయణ

ప్రజాశక్తి-కోవూరు

వ్యవసాయం సాగు చేసే రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు తప్పక పాటించాలని ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ జి. శివన్నా రాయణ అన్నారు. మండలంలోని పాటూరు గ్రామంలో ఆత్మ ఆధ్వర్యంలో మంగళవారం శాస్త్రవేత్తలు వరి పొలాలను నిశితంగా పరిశీలించి వివిధ సమస్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగుడు ఉన్న పొలాల్లో పోషకాలు అందుబాటులో లేక వేర్లు కుళ్లిపోయి వాసన రావడమే కాకుండా నల్లగా మారిపోయి దుబ్బులు చనిపోతాయన్నారు. ఇటువంటి పొలాల్లో సల్ఫైడ్ ఉన్న ఎరువులు వాడకూడదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. సీనియర్ శాస్త్రవేత్త పి.మధుసూదన్‌రావు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతా దులోనే ఎరువులు వాడుకోవాలన్నారు. అట్లు కాక విచక్షణా రహితంగా ఎరువులు వాడడం వలన నేలలు చౌడుబారి పోతాయన్నారు. కంకి విడుదలయ్యే సమయంలో ప్రొపికొనజోల్ కానీ, కార్బం డిజమ్ కాని పిచికారి చేసుకోవాలన్నారు. ఆత్మ సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీదేవి మాట్లాడుతూ కజపులు నివారణకు నారుమడిలో యూరియా నాటిన ఒక వారంలోపు కార్బోఫిరాన్ గుళికలు ఎకరాకు 10 కిలోలు నీరు తగ్గించి వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆత్మ వ్యవసాయాధికారి శైలజ కుమారి, మండల వ్యవసా యాధికారిణి ఇందిరాపతి, వ్యవసాయ సహాయకులు మౌనిక, చైతన్య, చాద్విక, రైతులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నియోజకవర్గం అభివద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి తగవని వైసిపి నాయకులు హితవు చెప్పారు. జగనన్న గృహాల నిర్మాణాలపై మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డిపై చేసిన విమర్శలను వైకాపా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్రబాబు, మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల శంకర్ గౌడ్, వైకాపా సీనియర్ నేత కామిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని వరిగొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేసిన విమర్శలు అవాస్తవమన్నారు. మంత్రి గోవర్ధన్ రెడ్డి సహకారంతో 13 ఎకరాలలో 600 ప్లాట్లు నిర్మాణంలో భాగంగా గిరిజనుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అంచెలంచెలుగా పటిష్టంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వాస్తవాలు తెలియకుండా మాజీ మంత్రి కాకాణిపై అనుచిత వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండిం చారు. లబ్ధిదారులు కూడా తమ గృహాలు పటిష్టంగా నిర్మిస్తు న్నారని తెలిపారు. గ్రామాల్లో మాజీ మంత్రి సోమిరెడ్డి చిచ్చు పెడుతున్నారని దుయ్యబట్టారు. మంత్రి గోవర్ధన్ రెడ్డిపై విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ ఈగ సుబ్బరత్నమ్మ, చిల్లకూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, నెల్లిపూడి సునీల్ కుమార్ రెడ్డి, కోట శేఖర్ రెడ్డి, కోసూరు రవీంద్రయ్య, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్టేట్ బ్యాంక్ మేనేజర్,

నరుకూరులో నోకియా సేవ్ ది చిల్డ్రన్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని నరుకూరు ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం సేవ్ ది చిల్డ్రన్ కార్యక్రమం జరిగింది. నోకియా సేవ్ ది చిల్డ్రన్ ఆర్థిక సహకారంతో నిర్వహించబడుతున్న బాలరక్ష భారత్‌లో భాగంగా బ్యాంక్ అకౌంట్ ఎలా ప్రారంభించాలి, ఎలా నిర్వహించాలి, అకౌంట్ ఉపయోగాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి ముందుఆర్థిక అక్షరాస్యత అవగాహనపై స్టేట్ బ్యాంకు సహకారంతో కళాజాత నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 10 సంవత్సరాలు నిండిన పిల్లలందరికీ నరుకురులోని ఎస్‌బిఐలో జీరో అకౌంట్ లు ప్రారంభించారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్, స్కూల్ హెచ్‌ఎం ఎండి అమృల్లా, సిఎస్‌పి తేజ, కార్తీ, బాలరక్షా భారత్ సిబ్బంది, వి.పద్మావతి, ఎస్.సునీత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



రమేష్ మృతదేహానికి పలువురు నివాళులు

ప్రజాశక్తి–బిట్రగుంట : బోగోలు గ్రామానికి చెందిన కాపు నేత మెతుకు రాజేశ్వరీ భర్త మెతుకు రమేష్ అనారోగ్యంతో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి మంగళవారం వారి నివాసానికి వెళ్లి మెతుకు రమేష్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి ఎల్.మాధవరావు, జిల్లా నాయకులు నిన్నబత్తిని వెంకటేశ్వర్లు, కాంట్రా రఘురాం నాయుడు, రాయి విజయ్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్‌టిసెల్ అధ్యక్షులు ఆవుల సురేష్, ధన్యాసి శ్రీధర్, హరిబాబు, అశోక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు గ్రామానికి చెందిన కాపు మహిళ నాయకురాలు మెత్తుకు రాజేశ్వరి భర్త మెతుకు రమేష్ మృతదేహానికి మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే ఇటీవల మృతి చెందిన బోగోలు పంచాయతీ మాజీ సర్పంచ్, మండల కన్వీనర్ తూపిలి పెంచలయ్య భార్యను బోగోలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఇటీవల థామస్ ఏంజెల్ మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను కలసి విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గనేశం రమేష్ రెడ్డి, కర్రెద్దుల రాజేష్, గంజి జయరాం, బిజ్జం వేణుగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వి రమేష్, సతీష్, రమేష్ ,విష్ణు అభిమానులున్నారు.



అసత్య ప్రచారాలు మానుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

వైసిపిపై అసత్య ప్రచారాలు మానుకోవాలని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ నెల 10వ తేదీన ప్రకాశం జిల్లా మేదరమెట్లలో జరగనున్న సిద్ధం సభపై కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జీలు, కార్యకర్తలు, నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నెల్లూరు ఎంపి కార్యాలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లు డివిజన్ ఇంచార్జీలు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు అభయం ఇచ్చారు. సమీక్షా సమావేశంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర వైసీపీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని నరుకూరులో మంగళవారం జిల్లా ఆటో కార్మిక సంఘం ఆటో యూనియన్ 4వ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమం కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులుగా నాశిన పరశురామయ్య, ఏ. గోపిలు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా మారుబోయిన రాజా, ట్రేజరర్, ఎన్. శివ, ఉపాధ్యక్షులు, కె.శేషయ్య, సహాయ కార్యదర్శి గణేష్, సహాయ ట్రెజరర్ దయాకర్, కమిటీ సభ్యులుగా భాస్కర్, మనోహర్, చిన్న, రఘులు ఎన్నికయ్యారు.



స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రీనివాసులు

సి-విజిల్ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు

రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎఫ్ఎస్ బృందం సభ్యులు సి–విజిల్ యాప్‌పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రీనివాసులు అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన ఎఫ్ఎస్ బృందం సభ్యులకు సి–విజిల్ యాప్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఈ సి- విజిల్ యాప్లో నమోదు చేసుకుని ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్ బృందం సభ్యులు వారి వారి సెల్‌ఫోన్లో ఈ సి–విజిల్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఏ విధంగా పరిష్కరిస్తారో ఉదాహరణ పూర్వకంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయశ్రీ, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్లు మధుసూదన్ రావు, రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ఇలియాజ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.